iFOCUS MISSION
Passionate Careers ~ Positive Lifestyles

ఉన్నత శిఖరాలు

శిక్షణ సంక్షోభాలు ఘనకీర్తి

ధర్మం

శిక్ష

మౌనం

అధఃపాతాళాలు

రాజ్యభ్రష్టత త్యాగం

# కలి పై
# గెలుపు

ద్యూత వ్యసనం

సామ్రాజ్యాలు

అన్యోన్య దాంపత్యం

వియోగం

ఘోర అవమానం

బంటులకు బంటు

స్వయంకృతం

రాజాధిరాజు

పరాశ్రయం అజ్ఞాతవాసం

కుప్పా వేంకట కృష్ణమూర్తి

స్వయంవరం

**Kalipai Gelupu**
Author
**Kuppa Venkata Krishna Murthy**

**Edited by:**
Kuppa Vasudeva Sarma

First Edition: **November, 2019**

**© I Focus Mission**

**For Copies & Address :**
**I Focus Mission**
2-2-186/18/6, Ramakrishna Nagar,
Bagh Amberpet, Hyderabad-13.
Mob: 8008644333, 8008744333
mail id:sumathidesigns311@gmail.com

**Copies: 1000**

**Book Price : Rs. 50/-**

**DTP & Type Setting:**
Sumathi Designs
Cell: 9652320538

***Printed at:***
Karshak Art Printers,
Vidyanagar, Hyd.44

# విషయసూచిక


| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | అగ్నిమథనం | 8 | 23. | పుట్టింటి వేదన | 67 |
| 2. | స్వర్ణహంస | 11 | 24. | అంతు లేని అన్వేషణ | 70 |
| 3. | హంసదౌత్యం | 14 | 25. | కొత్త పరుగు | 73 |
| 4. | దేవతల లీల | 15 | 26. | కలివిమోచనం | 78 |
| 5. | నలదౌత్యం | 18 | 27. | దమయంతి కౌశలం | 82 |
| 6. | స్వయంవరం | 21 | 28. | నలుడి పశ్చాత్తాపం | 86 |
| 7. | దమయంతీవిజయం | 23 | 29. | రాజ్యప్రాప్తి | 89 |
| 8. | కలిప్రవేశం | 24 | 30. | అంతరార్థవిశ్లేషణ | 91 |
| 9. | కలిద్వారం | 27 | 31. | పూర్వపరిశోధనలు | 92 |
| 10. | కలిపురుషుడి పాచిక | 29 | 32. | కథలోని అంతస్సూత్రం | 93 |
| 11. | నిలువు దోపిడి | 32 | 33. | ఉపక్రమోపసంహారాలు | 96 |
| 12. | వీడని నీడ | 34 | 34. | కథారహస్యసూచికలు | 97 |
| 13. | అరచీర | 37 | 35. | నలనామనిర్వచనం | 100 |
| 14. | దారుల కూడలి | 38 | 36. | దమయంతీనామనిర్వచనం | 102 |
| 15. | ఆలోచనాస్రవంతి | 41 | 37. | కర్కోటకపదనిర్వచనం | 105 |
| 16. | కొండ చిలువ | 43 | 38. | ఋతుపర్ణుడి రాజర్షిత్వం | 109 |
| 17. | ఆశాకిరణం | 46 | 39. | కర్కోటకుడి గురుత్వం | 111 |
| 18. | ఏనుగు దాడి | 49 | 40. | దాంపత్యతత్త్వం | 113 |
| 19. | పొద్దు పొడుపు | 53 | 41. | చరిత్రలో సంకేతాలు | 116 |
| 20. | విధి వేసిన కాటు | 57 | 42. | గురూపదేశం | 118 |
| 21. | గర్వం దిగింది | 61 | 43. | చర్చాసారాంశం | 119 |
| 22. | బంటు కింద బంటు | 64 | | | |

# కలిపై గెలుపు

## నలచరిత్ర

### ప్రథమఖండము

మనం కలియుగంలో జీవిస్తున్నాం. ఈ యుగం అనేక రకాల అధర్మాలకూ, పాపాలకూ, నిలయంగా వుంటుందనీ, పాపాలంటే వ్యక్తులలో సుఖలాలసత్వాలు, భోగాపేక్షలు, ధనకాంక్షలు, విపరీత కామవాంఛలే. ఈ యుగంలోని మానవుల బుద్ధులు వక్రమార్గంలో పయనిస్తాయనీ, పురాణాలు చెపుతున్నాయి. మనం ప్రత్యక్షంగా దాన్ని చూస్తున్నాం కూడా. విపరీత ధోరణి విపరీత ఫలితాలే ఇస్తుంది కదా!

ఇలాంటి కలిదోషాల నివారణకోసం సులభోపాయాలు చెప్పాలని మహర్షులు పూర్వయుగాలలోనే తపన పడ్డారు. మధ్యలో మహర్షులకు ఎందుకు ఈ ఆరాటం? ఎందుకంటే, వారు అవ్యాజ కరుణామయులు కాబట్టి. తమ పిల్లలు వృద్ధిలోకి రావాలనే తపన తల్లిదండ్రులకి ఉండటం సహజం. మరి మహర్షులకు..! వారిది విశ్వాత్మ భావన కదా..! వారికి మనమందరమూ, అనగా తరువాత వేల లక్షల తరాల మనమంతా, పిల్లలమే. అందుకే వారికి మన మీద అంత అంతులేని కరుణ. అందుకే వారు మనకోసం అనేక ఉపాయాలు సృష్టించారు. ఆ ఉపాయాలలో ఒకటి నలదమయంతీ స్మరణ. ఈ పవిత్రచరిత్రను వ్యాసభగవానుడు మహాభారతంలో వర్ణించి దాని చివర ఈ క్రింది కలిదోషనివారక మంత్రాన్ని ఉపదేశించాడు.

**“కర్కోటకస్య నాగస్య దమయంత్యా నలస్య చ ।**
**ఋతుపర్ణస్య రాజర్షేః కీర్తనం కలినాశనమ్ ॥”**

(వనపర్వం 79-10) - అని.

అంటే, “నాగుడైన కర్కోటకుడ్ణి, నలుడ్ణి, దమయంతిని, రాజర్షి అయిన ఋతుపర్ణుడ్ణి, కీర్తిస్తే, కలిదోషాలు పోతాయి” – అని అర్థం.

ఆ కారణజన్ములను స్మరిస్తే, మనం చేసిన పాపాలు ఎలా పోతాయి? వారి పుట్టుక, వారి జీవితం, వారు చేసిన సాధనలు, అధిగమించిన సంక్షోభాలూ, ఈ సృష్టికి వారు చేసిన శాశ్వత మహోపకారాలు – వాటిని తలుచుకుంటే మనకు బుద్ధి శుద్ధి జరిగి, ఆ పుణ్యంతో చక్కటి ప్రచోదన కలిగి, హృదయాంతరాళాలలో ఉన్న పాపభూయిష్ఠ ఆలోచనలు నశించి, సత్సంకల్పాలతో, శుభకరమైన ఆలోచనలతో, సదాచరణలతో జీవితం సార్థకమవుతుంది.

ఈ శ్లోకంలో మనకు నలుగురు మహానుభావుల పేర్లు కనిపిస్తున్నాయి. వారి జీవితాలలోనూ, వారి పేర్లలోనూ కూడా, ఎన్నెన్నో అంతరార్థాలు, ధర్మసూక్ష్మాలు, ఇమిడి వున్నాయి. అవన్నీ తెలుసుకొనేముందు, మనం పవిత్రమైన నలచరిత్రను సంగ్రహంగా చెప్పుకొందాం.

## అగ్నిమథనం:

కృతయుగంలో కలియుగాంశ నడుస్తున్న రోజులలో “వేనుడు” అనే చక్రవర్తి మహాభారతసామ్రాజ్యాన్ని పరిపాలించాడు. అతడికి పుట్టుకతోనే కొన్ని దివ్యశక్తులు వుండేవి. కాని వాటిని నిభాయించే సంస్కార బలం అతనికి అలవడలేదు. విలువలు మరిచిన కొంతమంది ధనికుల బిడ్డలు విపరీత పోకడలకు పోయినట్టుగా, విచ్చలవిడిగా వ్యవహరించాడు. అందువల్ల తాను స్వయంగా మహావిష్ణువుయొక్క అవతారాన్నని అతడు గట్టిగా నమ్మాడు. ఇదో విపరీత ధోరణి.

ఆ నమ్మకం హద్దులు దాటిపోవటంవల్ల, ప్రజలు ఎవరూ ఏ దేవతలనూ పూజించరాదనీ, అందరూ తననే ఎల్లవేళలా పూజిస్తూ వుండాలనీ, అతడు శాసనం చేసి, దాన్ని పరమకఠోరంగా అమలు పరిచాడు.

# దమయంతీవిజయం:

ఆ వెనువెంటనే దమయంతీకన్య కళ్ళు మూసుకొని, ఇడా పింగళానాడులను స్వాధీనంలోనికి తెచ్చుకొని, ప్రాణశక్తిని క్రమబద్ధం చేసి, క్షణాలలోనే ధ్యానముద్రలోకి వెళ్ళిపోయింది. ఆ ధ్యానంలో ఆమె ఇలా ప్రార్థించసాగింది –

"మున్ముందుగా నా భర్త నలచక్రవర్తికి నమస్కారం. మమ్మల్ని ఇద్దరినీ నిరంతరమూ రక్షించే అష్టదిక్పాలకులకు నమస్కారం. అందులోనూ, నన్ను ఆశీర్వదించటానికి కరుణతో నా స్వయంవరానికి విచ్చేసిన ఇంద్రాగ్నియమ వరుణులకు వేల వేల నమస్కారాలు. దేవాధీశ్వరులారా! స్వయంవరానికి వచ్చేవారంతా కన్యకోసమే రారు. కొందరు దంపతులను దీవించటం కోసమే వస్తారు. మీరు నలుగురూ అలాగే వచ్చారని నేను మనసారా నమ్ముతున్నాను. నేను ఇప్పుడు ఒక వ్రతంలో వున్నాను. అది నలవ్రతం. ఆ వ్రతంలో అంగదేవతలుగా అష్టదిక్పాలకులను కూడా ఆరాధిస్తున్నాను. వారు నా తండ్రులని భావించి ఆరాధిస్తున్నాను. తండ్రులారా! మీ స్వంత పుత్రికను మీరు పరీక్షించడం న్యాయమా? మీరు నిజంగా ఆగ్రహించి పరీక్షిస్తే, మానవమాత్రులం, నేను గానీ, నా భర్త గానీ, మీ ముందు నిలవగలమా? కరుణామయులారా! ఇంద్రాగ్నియమవరుణులారా! కరుణించండి. నా వ్రతాన్ని సఫలం చేయండి. నా నలచక్రవర్తిని నాకు ప్రసాదించండి".

ఈ విధంగా కొద్ది నిమిషాల పాటు ధ్యానం సాగుతూ వుండగానే, దమయంతీకన్యయొక్క మూసిన కళ్ళల్లోనుంచి నీటి చుక్కలు పెల్లుబికాయి.

ఆ కన్నీళ్ళను చూసి, ఆ ఐదుగురి మధ్యలో వున్న నలుడు ఒక్కడే శిలావిగ్రహం లాగా వుండిపోయాడు. మిగిలిన నలుగురూ లోలోపలే కరిగి నీరైపోయారు. ఆమె పాతివ్రత్య భావనాబలానికి వారి కరుణ కూడా తోడై...

ఆ లోపలి నీళ్ళలో వాళ్ళ పైపై వేషాలు కొట్టుకుపోయాయి.

దమయంతీకన్యకు కళ్ళు తెరవాలనిపించింది. బిక్కు బిక్కుమంటూ కళ్ళు తెరిచింది.

ఎదురుగా మధ్యలో నలచక్రవర్తికి ఒక ప్రక్క ఇంద్రాగ్నులు, మరో ప్రక్క యమవరుణులు, చిరునవ్వులు చిందిస్తున్నారు.

దమయంతీకన్య మెరుపు లాగా కదిలి వరమాలికను నలచక్రవర్తి మెళ్లో వేసి, ఆయనకు చేతులు జోడించి నమస్కరించి, ఇంద్రాగ్ని యమ వరుణులకు పాదవందనం చేసింది. వారు నలుగురూ నలదమయంతులను సభావేదిక మీదకు తీసుకువచ్చి, నిలబెట్టారు. సభలోని అతిథుల జయజయ ధ్వానాలు మిన్నుముట్టాయి. దమయంతి తల్లితండ్రులు కూడా వచ్చి దేవతలకు నమస్కరించారు.

సభ సద్దుమణిగాక, దేవతల పక్షాన దేవేంద్రుడు నలదమయంతులకు అనేక వరాలు ప్రసాదించాడు. ఇతర దేవతలు కూడా వరాలు ఇచ్చారు.

ఆ రోజే నలదమయంతుల వివాహం జరిగిపోయింది. దంపతులను ఆశీర్వదించి, ఇతర అతిథులతో పాటు దేవతలు కూడా తమ తమ స్థానాలకు బయలుదేరి వెళ్ళిపోయారు.

## కలిప్రవేశం:

దేవతలు ఆకాశప్రయాణం చేసి స్వర్గలోకం దగ్గరకు చేరుతూ వుండగా, కలిపురుషుడు ఒంటినిండా అలంకారం చేసుకొని, పరివార సమేతుడై, భూలోకం వైపు దిగుతూ కనిపించాడు. దేవేంద్రుడు అతడ్ని పిలిచి – "ఇదేం వేషం కలిపురుషా! భూలోకంలో నీ యుగానికి ఇంకా సమయం రాలేదు కదా! కృతయుగంలోని కలియుగాంశకు కూడా సమయం తీరిపోతూ పోతూ వుంది కదా! ఇప్పుడు ఇంత ఆర్భాటంగా భూలోకం వైపు ప్రయాణం కట్టావేమిటి?" – అని అడిగాడు.

# ఆలోచనాస్రవంతి:

ఆకాశంలోని నక్షత్రాలను చూస్తే, అర్ధరాత్రి దగ్గరవుతున్నట్లుగా వుంది. పరిసరప్రాంతాలలో రక రకాల జంతువుల కూతలు వినిపిస్తున్నాయి. నలుడికి ఎంత ఆపుకున్నా ఆలోచనలు ఆగడం లేదు. అతడి ఆలోచనాస్రవంతి హద్దులు చెరుపుకొంటూ, అడ్డదిడ్డంగా పొంగులెత్తుతోంది.

"ఒరే! నలచక్రవర్తీ! నీకు ఇదేం పోగాలంరా, ఇలాంటి ఆలోచనలు చేస్తున్నావు?"

"నా ఆలోచనలలో తప్పేమిటి? ఈమె సుకుమారి, రాజపుత్రి. ఈమెను నాకోసం కారడవులలో ఎందుకు తిప్పాలి?"

"ఈమె లేకుండా నువ్వెలా బ్రతుకుతావురా?"

"నాకేమి? నేను వీరుడ్ణి. సింహాలతో బంతులాడుకోగలను. కావాలనుకొంటే మళ్ళీ రాజ్యం కూడా సంపాదించగలను. ఎక్కడైనా బ్రతకగలను."

"అంత వీరుడివైతే, పెళ్ళాన్ని వదిలిపెట్టి పారిపోయే పిరికితనం నీకెలా పట్టుకొందిరా?"

"నేను పారిపోతున్నానా? ఆమె కోసం త్యాగం చేస్తున్నాను."

"నీ దగ్గర ఏముంది త్యాగం చేసేందుకు? నీకంటే మీ ఊరి ముష్టివాడు నయం. వాడు పెళ్ళాన్ని పోషించలేక పారిపోడు."

"అలా కాదు. నేను ఈమె కష్టపడుతుంటే చూడలేను. నేను వదిలిపెడితే ఆవిడ సుఖపడుతుంది."

"ఒరే! ఒరే! ఆమె నీకోసం దేవతలనే కాళ్ళదన్నుకుందిరా! పిల్లల మీద మమకారం తెంపుకొందిరా! ఆమె నువ్వు లేకుండా సుఖపడుతుందట్రా? స్వయంవరంలో నీకోసం నీతో కలిసి స్వర్గం సృష్టించింది ఆమె. స్వయంకృతంతో నరకం పాలు చేశావు ఆమెను నువ్వు."

"నేను ఆమెకు మంచి దారి చూపిస్తున్నాను."

"నీ బతుకే చెడుదారి. ఇన్ని వేదాలు చదివి, ఇన్ని రాజ్యాలూ గెలిచి, చివరికి పాచికల చేతులలో బానిసవై, దిక్కులేని వాడివయ్యావు. ఆమె నీకు ఎన్ని సార్లు నీతులు చెప్పిందిరా. నువ్వు ఒళ్ళు మరచి జూదం ఆడుతుంటే, ఎంత మంది మంత్రులను నీ దగ్గరకు పంపిందిరా. చివరికి రాణివాసం వదిలి, మేలిముసుగు తొలిగించి, నీకూ, నీ శత్రువుకీ మధ్యలో నిలబడి, బ్రతిమాలిందిరా. ఆమెకంటే ధర్మపరుడివా నువ్వు? అంతకంటే మంచి దారా నీది?"

"నిజమే, వ్యసనానికి బానిసనయ్యాను. పాచికల ముందు పాడు పీనుగనయ్యాను. అంతమాత్రంచేత, ఇప్పుడు భార్యను కష్టపెట్టాలా?"

"అందుకోసం...........?"

"నేనే వెళ్ళిపోతాను. ఈవిడకు దారులన్నీ చూపించాను. విదర్భ దారి కూడా చూపించాను. సహజంగా ధైర్యం కలది. దేవతలనే ఎదిరించినది. కనుక, ఎలాగోలా పుట్టింటికి చేరుకో గలదు."

"ఒరే! ఇది కారడవిరా, క్రూరమృగాలకూ, కాల సర్పాలకూ, నిలయంరా. కరకు బోయవాళ్ళకు, దారిదోపిడీగాళ్ళకు, కేంద్రస్థానంరా. ఇలాంటి చోట ఒంటరి ఆడది, అందులోనూ అరచీరతో వున్నది, క్షేమంగా ప్రయాణం చేయగలుగుతుందా? ఏమి తెలివి నీది?"

"పిచ్చి ప్రశ్నలు వేసి నన్ను గందరగోళ పెట్టకు. నేను ప్రక్కన వుంటేనే ఆమెకు కష్టాలు. ఏ ఆడదానికైనా, కనిపిస్తున్నంత సేపే భర్త మీద ప్రేమ. నేను కనిపించకుండా పోతే, తన దోవ తనే చూసుకుంటుంది. సుఖపడుతుంది."

"ఛీ, ఇదేనా నీవు ఆమెను అర్థం చేసుకొన్నది? సుఖపడదలచుకొంటే, పిల్లలతో పాటే పుట్టింటికి పోయేది కాదా?"

# రెండవ ఖండము

## విధి వేసిన కాటు:

దమయంతిని వదిలిపెట్టిన నలుడు ఆవేశంగా కొంత దూరం వెళ్ళిపోయాడు. కానీ, చెవుల్లో ఎవరో "నువ్వు చేసింది అమానుషం రా, అమానుషం రా" అన గోల చేస్తున్నారు. నలుడు ఆ గోలకు తట్టుకో లేక వెనక్కి వచ్చాడు. దమయంతి గాఢనిద్రలో వుంది. మళ్ళీ గుండెల్లోంచి "పిరికి చవటా! పారిపోవడం కూడా చేత కాదా?" అని ఎవరో మళ్ళీ మళ్ళీ హేళన చేస్తున్నారు.

నలుడి కళ్ళు నీళ్ళకుండలు అయ్యాయి. కానీ, ఈ గుండె ఘోషకు తట్టుకో లేక మళ్ళీ గిరుక్కున వెనక్కి తిరిగి వెళ్ళిపోయాడు.

అసలే అడవి. అందులోనూ చీకటి. మనస్సు మనస్సులో లేదు. ఇక తను ఎటుపోతున్నాడో నలుడికి ఏం తెలుసు? ఒక మొండి ధైర్యంతో, ఒక ఆలోచనారహితమైన పట్టుదలతో, అతడు కసకసా నేలను త్రొక్కుకొంటూ ముందుకు సాగిపోతున్నాడు. ఆ కాళ్ళకు చెప్పులు లేవు. వాటి క్రింద కప్పలే నలుగుతున్నాయో, ముళ్ళే విరుగుతున్నాయో, రాళ్ళే పొడుచుకొంటున్నాయో, పాములే పారిపోతున్నాయో, అతడికి ఏమీ తెలియదు.

నడిచాడు, నడిచాడు, తెల్లవారింది. అయినా సంతోషం లేదు. స్నానం సంధ్యా చేద్దామనే ఆలోచనే లేదు. కసిగా నడుస్తూనే వున్నాడు.

మిట్టమధ్యాహ్నం అయింది. దూరంలో కారుచిచ్చు కనిపిస్తోంది. వెనక్కి తప్పుకు పోవాలన్న ఆలోచన కూడా నలుడిలో లేదు. మొండిగా ముందుకు పోతున్నాడు. పెద్ద పెద్ద చెట్లే అంటుకుపోతున్నాయి. దైవలీలవల్ల గాలివాలు నలుడి వైపు లేదు. అందుకే, అతడి నడక ముందుకు సాగుతోంది.

ఆ మంటల ప్రక్కనుంచి కాలి దారులు ఏవైనా దొరుకుతాయేమోనని నలుడి కళ్ళు వెతుకుతుంటే, అతడి చెవులు మాత్రం "నలమహారాజా! రక్షించు, రక్షించు" అనే మాటలను బుర్రలోకి చేరవేస్తున్నాయి.

పని చేయని ఆ బుర్రలో చాలా సేపు ఈ మాటలు మారుమ్రోగినాక, ఆ బుర్రలో క్రొత్త ఆలోచన ఒకటి బుసలు కొట్టింది – "నన్ను ఈ అడవిలో పేరు పెట్టి పిలిచే వెధవ ఎవడు? వాడు నిజంగా పిచ్చి వెధవే. ఈ నలుడు ఇప్పుడు రక్షించేవాడా?" – అని.

బుర్ర పని చేయటం ప్రారంభించింది, అంతే చాలు. దగ్గరలో, మంటల మధ్యలో, ఒక పాము పుట్ట కనిపించింది. ఆ పుట్ట మీద ఒక పెద్ద పాము చుట్టలు చుట్టుకొని, గిల గిలా కొట్టుకొంటూ "నలమహారాజా! నలమహారాజా!" అంటూ అరుస్తోంది.

నలుడు ఒక్క క్షణం నిలబడి పరికించి చూశాడు. మంటలు భయంకరంగా వున్నాయి. ఇంకా కొద్ది క్షణాలలో ఆ పాము బూడిద అవటం ఖాయం అనిపిస్తోంది. "ప్రాణానికి ప్రాణమైన భార్య వుంటుందో, మరణిస్తుందో, కూడా తెలియని స్థితిలో నేనున్నాను. అడవిలో పాములు చస్తుంటే నేనేమి చేస్తాను?" – అనుకొంటూ నలుడు అడుగులు ముందుకు వేయబోయాడు.

"నలచక్రవర్తీ! నువ్వు శరణాగతరక్షకుడివి. ఇలా నిర్దయగా ఆలోచించడం నీకు తగదు. నేను బరువుగా వుంటాను అనుకోకు. నీ కోసం నేను తేలికగా మారుతా. నన్ను రక్షించు. నీకు మేలు జరుగుతుంది" – అని ఆ పాము గోల గోలగా అరుస్తోంది.

నలుడు ఆశ్చర్యంగా చూశాడు. "వీడెవడు? పాము లాగా వున్నాడు? మనుష్యభాషలో మాట్లాడుతున్నాడు. నా గురించి తెలుసు అంటున్నాడు. పైగా నా ఆలోచనలను కనిపెట్టేస్తున్నాడు. చిత్రంగా వుందే" – అని తనలో

# మూడవ ఖండము

## అంతరార్థవిశ్లేషణ

కలిదోష నివారకమైన నలచరిత్రను నవలా రూపంలో మీరు ఇప్పటిదాకా అధ్యయనం చేశారు. ఈ కథ ఎన్నో అంతరార్థాలతోనూ, సంకేదార్థాలతోనూ, ధర్మసూక్ష్మాలతోనూ నిండి వుంది. వాటిలో ప్రధానమైనవాటిని మనమిప్పుడు చర్చించుకుందాం.

"పురాణగాథలను నమ్మవచ్చునా?"

"అవి నిజంగా జరిగినవేనా?"

"అవి కేవలం సంకేతరూపమైన కల్పిత కథలా?"

ఈ చర్చ మన దేశంలో అనేకశతాబ్దాలుగా జరుగుతూనే వుంది. కొందరు ఇవి సంకేతగాథలేనని పట్టుబడుతూ వుండగా, కొందరు ఇవి యథార్థ చరిత్రలని నొక్కి వక్కాణిస్తున్నారు.

ఈ రెండు వాదాల బలాబలాల గురించి, వీటి సమన్వయం గురించి, నేను "వేదాలలో వైజ్ఞానిక విశేషాలు(EMESCO Publications, Hyderabad) అనే గ్రంథంలో "పురాణగాథలు సంకేతార్థాలు" అనే వ్యాసంలో విస్తారంగా చర్చించాను. ఆ చర్చ అంతా ఇక్కడ పునరుక్తి చేయను గానీ, యుగసంధులలో జన్మించి జీవించిన విచిత్ర విశిష్ట వ్యక్తులయొక్క చరిత్రలనే వ్యాసమహర్షి తన పురాణాలలో ఎక్కువగా చిత్రీకరించాడనీ, ఆ కథాశిల్పంలో భాగంగా సంకేతార్థాలను కూడా గుప్పించాడనీ, ఆ వ్యాసంలో నేను నిరూపించాను.

నలచరిత్రను సంస్కృతసాహిత్యంలో బాగా ప్రచారంలోకి తెచ్చినవాడు శ్రీహర్షమహాకవి. ఆయన ఈ చరిత్రలోని కొంత భాగాన్ని "నైషధీయచరితం" అనే పేరుతో లోకోత్తర ప్రౌఢకావ్యంగా సంతరించాడు. ఆయన దేవీఉపాసకుడు, పండితుడు, కనుక, ఈ కావ్యంలో అనేక

మంత్రరహస్యాలను, వేదాంతరహస్యాలను, గుప్పించాడు.

ఈ సంస్కృతకావ్యాన్ని శ్రీనాథమహాకవి తెలుగు మహాకావ్యంగా అనువాదం చేస్తూ, మంత్రరహస్యాలను ప్రక్కన పెట్టి, శృంగారరసానికి పట్టం కట్టాడు.

వీరిద్దరికంటే ముందుగా నలచరిత్రను తెలుగు దేశానికి పరిచయం చేసినవాడు నన్నయమహర్షి. ఈయన వ్యాసమహర్షి దోవలోనే నడుస్తూ, సంగ్రహవిధానంలో సాగిపోయాడు.

## పూర్వపరిశోధనలు:

ఇది మనుషులు, దేవతలు, నాగజాతివారు, కలగా పులగంగా కలిసి భూలోకంలో తిరిగే రోజులలో జరిగిన కథ. అందువల్లే, ఇందులోని ఘట్టాలు అనేకం నమ్మశక్యం కాకుండా వుంటాయి. దానివల్లనే ఈ సన్నివేశాలకు సంకేతార్థాలను వెతుక్కోవాలని పండితులు ఎంతో కాలంగా ఆరాటపడుతూ వచ్చారు. అలాంటివారిలో మహోద్దండ శాస్త్ర పండితుడు శ్రీహర్షమహాకవి కూడా వున్నాడు. అయితే ఆయన నిరంకుశ కవి గనుక, మూలకథను ఆధారమాత్రంగా తీసుకొని, తన ఉపాసనను, తన సిద్ధులను, తన పాండిత్యాన్ని, దాంట్లో యథేచ్ఛగా నిక్షేపించేశాడు. ఎంత లోతుగా నిక్షేపించాడంటే, మల్లినాథసూరి వంటి సుప్రసిద్ధ వ్యాఖ్యాతలకే అవి పూర్తిగా కొరుకుడు పడలేదు.

ఇటీవలి కాలంలో గుంటూరు శేషేంద్రశర్మగారు అనే తెలుగుకవి ఈ కావ్యాన్ని బాగా పరిశీలించి, "స్వర్ణహంస" అనే పేరుతో 1964లో ఒక వ్యాసం ప్రకటించారు. ఈ గుంటూరువారు శ్రీవిద్యారహస్యవేత్త కావటంవల్ల, వీరికి శ్రీహర్ష కావ్యంలోనూ, వ్యాసపురాణంలోనూ కూడా, నలచరిత్ర నిండా శ్రీవిద్యారహస్యాలే కనిపించాయి.

తత్ఫలితంగా వీరు – నలుడంటే సామాన్యమానవుడని, కానీ వాడి

# గురూపదేశం:

మా జనకపితృపాదులు, సాంగస్వాధ్యాయభాస్కరులు బ్రహ్మశ్రీ కుప్పా లక్ష్మావధానులు గారు తురీయాశ్రమ స్వీకారం చేసి, శ్రీశ్రీశ్రీజనార్దనానంద సరస్వతీ నామధేయధారులై, జీవన్ముక్తస్థితిని అందుకున్న తరువాత, 90 యేళ్ళు దాటిన వయస్సులో, హాస్పటల్ పాలై I C Uలో పడి వుండవలసి వచ్చింది. ఆ రోజులలో అక్కడ విజృంభిస్తున్న కలివిలాసాలకు సాక్షిభూతులై, రాగద్వేషాతీతులై, వున్న ఆ స్వామివారు ఒక రోజు నన్ను పిలిచి, “ఇది కాలదేవుడి నాట్యం రా! దీన్ని చూసి ఆనందించాలి గానీ, దీనిలో కలిసిపోరాదురా!” అని ఉపదేశిస్తూ, దానితో పాటు నలచరిత్రలోని అంతస్సూత్రాలు కొన్నిటిని నాకు సూత్రప్రాయంగా అందించి, – “మిగిలినవి వ్యాఖ్యానాల ద్వారా తెలుసుకో. నువ్వు తెలుసుకున్నవి ప్రజలకు అందించు” అని ఆదేశించారు. అందుకే నా పరిశీలనాఫలితాలను పాఠకుల పాదాల ముందు సమర్పించుకుంటున్నాను.

“మహాత్ముడైన శ్రీహర్షుడికీ, పరిశోధకులైన గుంటూరువారికీ, కనిపించిన శ్రీవిద్య మీకెందుకు కనిపించలేదు?” అని ఎవరూ చర్చించవలసిన పని లేదు. నల చరిత్రలో శ్రీవిద్య లేదని నేను అనటం లేదు. అది అక్షవిద్యలో అంతర్భాగమే. శ్రీమాత – **“అకారాది క్షకారాంత మాతృకావర్ణరూపిణీ”** అని లలితాసహస్రనామనిర్దేశం కదా! అదీ గాక, దమయంతి దగ్గర దేవీఉపాసన వుండే వుంటుంది. దాన్ని ఆధారంగా చేసుకొనే శ్రీహర్షాదులు ఈ కథలో మంత్రశాస్త్రరహస్యాలను కలిపి వుంటారు. కానీ, ఈ నలచరిత్రకు సారాంశం అశ్వాక్షహృదయ విద్యాద్వయమేననీ, ఈ కథకు ఫలితాంశం కలిదోషహరణమేననీ, వ్యాసహృదయంగా కనిపిస్తోందని మాత్రమే మనవి చేస్తున్నాను. శ్రీహర్షాదులు కవులు గనుక, కథలోని ఏకదేశాన్ని మాత్రమే స్వీకరించి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kalipai+Gelupu**

* * *